# గృహ నిర్మాణ రంగంలో పురోగతి సాధించాలి

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**విశాలాంధ్ర –చిత్తూరు:** గృహ నిర్మాణ రంగంలో పురోగతి సాధించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, పూతలపట్టు, జీడి నెల్లూరు, చిత్తూరు అర్బన్, నియోజకవర్గాల ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రణాళికలో పేర్కొన్న లక్ష్యాలను సాధించడంలో అధికారులు

2లో


# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 31 జులై 2025 | 8 పేజీలు

## జీఎస్ఎల్వీ ఎఫ్-16 రాకెట్ ప్రయోగం

# సక్సెస్

- నింగిలోకి చేరిన నిసార్'ఉపగ్రహం
- షార్ నుండి అద్భుత ప్రయోగం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి బుధవారం జీఎస్ఎల్వీ ఎఫ్-16 రాకెట్ ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు బుధవారం సాయంత్రం 5.40 నిమిషాలకు నింగిలోకి పంపారు. 18నిమిషాల40 సెకండ్లలో నిసార్ ఉపగ్రహం నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి చేరింది. ఈ ప్రయోగం విజయవంతం అవడంతో ఇస్రో, నాసా శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం ఇస్రో శాస్త్రవేత్తల ఘనవిజయమని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. ఇస్రో ఉద్యోగస్తులకు, వారి కుటుంబ సభ్యులకు చైర్మన్ అభినందనలు తెలిపారు.

వార్త మెయిన్ పేజీలో

## శ్రీవాణి దర్శన టికెట్లపై..

# భారీ మార్పులు

ఆగస్టు 1నుండి 15వరకు ఈ నూతన విధానం ప్రయోగాత్మకంగా అమలు

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** శ్రీవాణి దర్శన టికెట్లు ఆఫ్ లైన్‌లో పొంది శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం వారి దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని గోకులం సమావేశ మందిరంలో ఆయన శ్రీవాణి దర్శనాలపై బుధవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత విధానం వలన సదరు శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా మూడు రోజుల సమయం పట్టేది. వారి సౌకర్యార్థమై ఏ రోజు కా రోజు టికెట్ జారీ, దర్శనం కల్పించడం గురించి ప్రయోగాత్మకంగా ఆగస్టు 1 నుండి 15 వరకు టీటీడీ అమలు చేయనుంది.

వార్త 2లో

## పేదప్రజల ఆకలి తీర్చడానికే..

# అన్నా క్యాంటీన్

**- ప్రభుత్వ విప్ డా.కంచర్ల శ్రీకాంత్**

**విశాలాంధ్ర –చిత్తూరు :** కుప్పం నియోజక వర్గం లో పేదప్రజల ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్ లను ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ అన్నారు. అన్నా క్యాంటీన్ ఇదివరకే కుప్పంలో దిగ్విజయంగా నిర్వహించడం జరుగు తోందని, నారా చంద్రబాబు, నారా భువనేశ్వరి నాణ్యమైన

2లో

## గృహ నిర్మాణ రంగంలో పురోగతి సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి)** నిబద్ధతతో కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో హౌసింగ్ డిఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గృహ నిర్మాణ అధికారులు క్రమం తప్పకుండా స్థల సందర్శనలు నిర్వహించి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అదనపు ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. జిల్లా అంతటా మొత్తం 73,098 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది, వీటిలో 52 880 ఇల్లు పూర్తి చేయడం జరిగింది, 20,218 22,756 ఇళ్లు నిర్మాణం పనులు పూర్తి కావలసి ఉన్నది, మిగిలిన ఇళ్లు త్వరితగతిన పూర్తి కావలసి ఉన్నదని సంబంధిత అధికారులు లబ్ధిదారులతో చర్చించి వారి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు .నిర్మాణం జరుగుతున్న నివాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఇతరవిభాగాలలోని వారిసహచరులతో కలిసి పనిచేయాలని కలెక్టర్ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు గృహ నిర్మాణ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ మార్పులు

**(మొదటి పేజీ తరువాయి)** తిరుమలలో ఉదయం 10 గంటల నుండి మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన టికెట్ల జారీ.టికెట్లను పొందిన శ్రీవాణి భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు రిపోర్టింగ్ సమయం.రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి దర్శన టికెట్లు కోటా ఉన్నంతవరకు జారీ.యథావిధిగా తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ.ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31వ తేది వరకు ఆన్ లైన్ లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతి.నవంబర్ 1వ తేది నుండి శ్రీవాణి టికెట్లను ఆఫ్ లైన్ మరియు ఆన్ లైన్ టికెట్లు పొందిన భక్తులు సాయంత్రం 4:30 గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1 ద్వారా శ్రీవారి దర్శనానికి అనుమతి.భక్తులు ముందుగా కౌంటర్ల వద్దకు చేరుకుని తాము ఇబ్బంది పడకుండా ఉదయం 10 గంటలకు మాత్రమే తిరుమలలోని శ్రీవాణి టికెట్ జారీ చేయు ప్రదేశం వద్దకు చేరుకోవాలని మనవి.ఈ నూతన విధానం తో భక్తులు శీఘ్రంగా అనగా వచ్చిన రోజునే దర్శనం చేసుకునే వెసులుబాటుని గ్రహించ గలరు.ఈ సమావేశంలో ఆలయ డిప్యూటీ ఈవోలు లోకనాథం, వెంకటయ్య, ట్రాన్స్ పోర్ట్ మరియు ఐటీ జీఎం శేషారెడ్డి, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఐటి డిప్యూటీ జి ఎం వెంకటేశ్వర్లు నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్

**(మొదటి పేజీ తరువాయి)** ఆహారం తో వేల మంది ఆకలి తీరుస్తున్నారు అని అన్నారు. అదేవిదంగా నేడు గుడిపల్లి మండల కేంద్రం లో నారా భువనేశ్వరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గుడిపల్లి మండ లంలో66 లక్షలతో అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులు ప్రారంభోత్స వానికి భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ విప్ , ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టీడీపీ పార్టీఅధ్యక్షులు బాబు నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ చంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ మునిరాజు, మాజీ జడ్పీటీసీ బేటప్ప నాయుడు, నేతలు గోవింద నాయుడు,సుబ్బు, కూటమి ప్రభుత్వ నాయకులు అమీర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆకానం బట్టుహరిజనవాడ నందుపౌర హక్కుల దినోత్సవం

**విశాలాంధ్ర - పూతలపట్టు:** ఆకానంబట్టు హరిజన వాడ నందు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించిన శ్రీయుత పూతలపట్టు తహసీల్దార్ రమేష్‌బాబు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ అశ్విన్ భరత్ పంచాయతీ కార్యదర్శి ధరణి .మరియు సర్పంచ్ ఎమ్మెస్ మనీ .మరియు గ్రామ పెద్దలు దేవరాజు నాయుడు .రేవంత్. కమలాకర్ .హరీష్ .మాజీ సైనికుడు గంగాధరం. మనీ.గంగాధరం.మహిళలుగ్రామస్తులు పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో ప్రముఖులు

**విశాలాంధ్ర - పూతలపట్టు** :పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండల శ్రీ స్వామివారిని దర్శించుకున్న సినీ నటులు ఆనంద రామరాజు, సుదర్శన్, మదన్, సాయి, స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

### తిరుపతిలో స్టేక్‌హోల్డర్ల సమన్వయ సమావేశం

**విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ :** ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలో స్టేక్‌హోల్డర్ల సమన్వయ సమావేశం శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్ర సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రగతి డైరెక్టర్ కె.వి. రమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మహిళా డీఎస్పీ శ్రీలత, ప్రొఫెసర్ డి. సాయి సుజాత, ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీసీపీఓ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. వారు మానవ అక్రమ రవాణా నివారణపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జూలై 1 నుండి 30 వరకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రతి రైల్వే స్టేషన్లో మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా "యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్" ప్రాజెక్టు ద్వారా ప్రగతి సంస్థ తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు స్టేషన్లలో ఆర్పిఎఫ్ తో కలిసి ప్రయాణికులకు పాంప్లెట్లు పంపిణీ చేసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళా డీఎస్పీ శ్రీలత మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాలో మహిళలు, పిల్లలు తీవ్రంగా బాధపడుతున్నారని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ దురాచారాన్ని అరికట్టడంలో తమ బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. నేరస్థులపై సమాచారం అందించేందుకు 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఉపయోగించాలని సూచించారు.ఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అనుమానాస్పద పరిస్థితుల్లో ప్రయాణిస్తున్న పిల్లలు కనిపిస్తే వెంటనే 1098

లేదా 1800 1027 222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రగతి డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా సమాజంలో తీవ్రమైన నేరంగా పెరుగుతోందని, ఇది వ్యాపారరూపంలో మారి యువత జీవితాలను నాశనం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలకు పని పేరుతో తరలిస్తున్న అక్రమ రవాణాకు సంబంధించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది జానపద కళా ప్రదర్శనల ద్వారా విద్య అవసరం, బాలల భద్రత నైపుణ్యాలను వివరించారు. అలాగే సిడిపిఓలు శాంతి దుర్గ, సుధారాణి, కృష్ణవేణి, ఆర్పిఎఫ్ ఎస్ఐ రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను సందర్శించిన వైకాపా నాయకులు

**విశాలాంధ్ర - చౌడేపల్లి:** మండలంలోని వసతిగృహాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు , మాజీ మంత్రి ,పుంగనూరు శాసనసభ్యులు డా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమం చౌడేపల్లి మండలంలో వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది,సాంఘిక సంక్షేమ శాఖ మరియు వెనుకబడిన కులాల బాలుర హాస్టల్ (వసతి గృహాలు) ను ఆయన పరిశీలించారు, అనంతరం విద్యార్థుల భోజన, వసతి సౌకర్యాల గురించి వారి సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, వారికి ఏ సమస్య వచ్చినా వైకాపా పార్టీ తరపున పోరాటంచేసి సమస్యను

పరిష్కరిస్తామని తెలిపారు , విద్యార్థులు అన్ని రంగాలలోను ముందుకు రాణించి వారి తల్లి తండ్రులకు ,రాష్ట్రనికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి అని కోరారు , సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు సౌకర్యాల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదు అని సూచించారు, ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మంజునాథ్,బి. సి నాయకులు గోపీనాథ్, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర,విద్యార్థి నాయకులు వినోద్, మల్లికార్జున, గోవర్ధన్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## జనాధరణ పొందిన యల్లకుంట్ల శివకుమార్

**విశాలాంధ్ర - చౌడేపల్లి :** మండలంలోని పెద్ద యల్లకుంట్లకు చెందిన మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు తోటిశివకుమార్ (36) గత కొద్ది రోజులు గా అనారోగ్యం తో బాదపడుతూ బుదవారం ఉదయాతూర్పం ఒంటి గంటకు మృతి చెందాడు. అతను గతంలో చేసిన సేవలను గుర్తించిన ప్రజలు చిత్తూరు జిల్లా నుండి నే కాకుండా ఇతర జిల్లాల నుండి వేలాది సంఖ్యలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఆయనకు ఘనంగా నివాళ్ళు అర్పించారు.గ్రామంలో ప్రతి ఇంటి నుండి చిన్నా పెద్ద అందరూ పాల్గొన్నారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా అతని మిత్రబృదం స్మారక స్థూపం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## గెస్ట్ లెక్చలర్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కార్వేటినగరంలోని ఆర్కే ఎస్సార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యలు ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ కోర్స్ బోధించడానికి అతిథి అధ్యాపకులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.స్వరూప తెలిపారు. మెడికల్ గ్రాడ్యుయేట్స్ విద్య ఎంఎస్సీ మైక్రో బయాలజీ 50% మార్కులు కలిగిన అభ్యర్థులు జూలై 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకొని ఆగస్టు 1వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు రావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్ఐ

**విశాలాంధ్ర - పూతలపట్టు :** కాణిపాకం ఆలయం వద్ద వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫి క్ నిబంధ నలు పాటించాలని ఎస్ ఐ నరసింహులు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. కాణిపాకం ఆలయం మెయిన్ రోడ్ లో కాణిపాకం ఆటో స్టాండ్ నుంచి అగరంపల్లి ఆర్చి వరకు వన్ సైడ్ పార్కింగ్ చేపట్టాలన్నారు. లాడ్జిల వద్ద దుకాణాల వద్ద కారు బస్సు భారీ వాహనాలు నిలపరాదన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.


### జనరల్ నోటీసు

ఇందు మూలముగా యావన్మందికి తెలియ జేయడం ఏమనగా మేము అనగా
1. వేందరవెంట్ల కోదండ రామయ్య S/O కోండయ్య చవటపాలెం గ్రామం వెంకటాచలం మండలం
2.పచ్చి పులుసు వెంకట ఆనంద కిషోర్ S/O శ్రీరాములు, మధ్య పతి వారి వీధి, హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర నెల్లూరు టౌన్ .
సదరు నెల్లూరు జిల్లా ప్రస్తుతం తిరుపతి జిల్లా గూడూరు టౌన్ రాజా విధి కాపురస్తులు అయిన
1. గాలి సరోజనమ్మ W/O లేట్ చంద్రశేఖర రెడ్డి
2. గాలి రవి కుమార్ రెడ్డి S/O లేట్ చంద్ర శేఖర రెడ్డి
వార్ల వద్ద ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయ అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసుకుని విక్రయ ప్రతిఫలముగా అడ్వాన్సు ఇచ్చియున్నాము మాకు వ్రాసి ఇచ్చిన విక్రయ అగ్రిమెంటు పెండింగ్ లో ఉండగా మాకు కాకుండా వేరే వారికి అమ్మ చూపుతున్నారు అని తెలిసినది.
కావున సదరు గాలి సరోజనమ్మ మరియు గాలి రవికుమార్ గార్ల మాటలకు లోబడి ఎవరైనా కొనుగోలు చేసిన సదరు కొనుగోలు చెల్లనేరదు అని ఇందుమూలముగా తెలియజేయుడమైనది ఎవరైనా షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేసిన ఎడల వారిపై మేము చట్టరీత్యా తీసుకొను చర్యలకు బాధ్యులగుదురు

**ఆస్తి షెడ్యూలు**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా, గూడూరు సబ్ రిజిస్ట్రేషన్లో చేరిన గూడూరు మండలం, పోటుపాళెం గ్రామ పంచాయితీ ఏరియా, తూర్పు గూడూరు గ్రామ సర్వే నెం. 1619-1రులోని య. 0.58ట్లు లేక 350.9 అంకణములు ఖాళీ స్థలమునకు హద్దులు
**తూర్పు:** పల్లంకొండ వెంకటసుబ్బయ్య గారి స్థలము
**దక్షిణం:** చల్లా రామయ్యగారి స్థలము
**పడమర:** బోడుబోయిన విష్ణుతేజగారి స్థలము
**ఉత్తరం :** G.N.T. ఈహద్దులలోని య. 0.58ట్లు లేక 350.9 అంకణములు ఖాళీ స్థలమున్నూ, సదరు స్థలమునకు సంబంధించిన మామూలు రాకపోకలు, యావత్తు యీజ్మెంటు హక్కులతో సహా నీకు విక్రయ ఖరారు పరచడమైనది.

## రాయలవారి జయంతిపై వివక్ష తగదు

**జయంతి సాధన పాదయాత్రను జయప్రదం చేయండి: ఆర్‌పిఎఫ్**




**విశాలాంధ్ర - చంద్రగిరి:** రాయలవారిపై వివక్షతో ఆయన జయంతిని పట్టించు కోక చిన్నచూపు చూస్తుండటంపై నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్ పి ఎఫ్) సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ (సి-జెఎసి) ఓ ప్రకటనలో కోరారు. ఆయన పాలన 04.02.1509 నుండి 17.08.2029 వరకు శ్రీవారి అపార భక్తుడైన రాయులు తిరుమల శ్రీవారిని ఏడు పర్యాయాలు దర్శించుకుని విలువ కట్టలేని బంగారు, వజ్రం, వైడూర్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాంటి మహోన్నత మైన రాయలవారి జయంతి వేడుకలు జరపడాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వ, తితిదే లకు నిరసనగా చేపట్టే పాదయాత్రలో బలిజ సోదర సోదరీమణులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అలాగే చంద్రగిరిలో రాయలవారి విగ్రహ ప్రతిష్టను ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం విస్మరిస్తున్నట్లు ఆవేదన చెందారు. రాయలవారి జయంతి సాధన కోసంచేపట్టే ఈ పాదయాత్ర చంద్రగిరి కోట నుండి అలిపిరి వరకు జరుగుతుందన్నారు. వక్ర బుద్ధితో, ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా ఎన్ని సార్లు ప్రభుత్వానికి , టీటీడీ దేవస్థానానికి విన్నవించినా పెడచెవిన పెట్టి బలిజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న ఈ ప్రభుత్వాలకు, టిటిడి కి, రాజకీయ పార్టీలకు చివరి విన్నపముగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దీని తరువాత ఇక ఉద్యమాలే శరణ్య మన్నారు. రాయలవారి పై వివక్షకు నిరసనగా , ఆయన జయంతిని పట్టించుకోక చిన్న చూపు చూడటం పై నిరసనగా ఈ నెల 31/07/25 తేదీ గురువారం ఉదయం 09.00 గంటలకు రాయలవారి రాజధాని చంద్రగిరి రాయల కోట నుంచి అలిపిరి వరకు పాదయాత్రగా వెళ్ళి నిరసనను తెలియజేయనున్నాము కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బలిజ, కాపు, తెలగ, ఒంటరి సోదరులు ఇది మీ బాధ్యతగా ఎంచి ఈ మహా పాదయాత్ర లో మీ వంతు భాగస్వామ్యం కావాలని బలిజ, కాపు సోదరులకు కుల పెద్దలకు కుల సంఘాలకు, సంఘాల అధినేతలకు సందేశం పంపించారు.

## నాణ్యతలేని ఆహారంపై భారీగా దాడులు

**20 కేసుల్లో రూ.4.92 లక్షల జరిమానా**

**విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ :** తిరుపతి జిల్లాలో నాణ్యతలేని ఆహార సరఫరాపై అధికారులు భారీగా దాడులు నిర్వహించారు. ఆహార పరిరక్షణ, ప్రమాణాల చట్టం-2006 ప్రకారం, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ నేతృత్వంలో 20 కేసులను విచారించి మొత్తం రూ.4.92 లక్షల జరిమానాలు విధించారు. తిరుపతిలోని ఓ ఐస్‌క్రీమ్ ఏజెన్సీ ప్రమాణాలు పాటించకపోవడంతో రూ.50వేలు జరిమానా విధిం చగా, నాణ్యత లేని ఆహారం సరఫరా చేసిన వివిధ హెూటళ్లు, రెస్టారెంట్లు, డాబాలపై కలిపి రూ.1.15 లక్షల జరిమానాలు విధించారు. లేబుల్ వివరాలు లేకుండా వాటర్ బాటిళ్లు విక్రయించినందుకు రూ.30వేలు జరిమానా విధించగా, రెసిడెన్షియల్ విద్యాసంస్థలో ఆహార నిబంధనలు ఉల్లంఘిం చినందుకు మరో రూ.30వేలు జరిమానా విధించారు. అలాగే, నాణ్యతలేని నెయ్యి విక్రయించిన వ్యాపారిపై రూ.15వేలు ప్రమాణాలు పాటించని బేకరీపై రూ.10వేలు జరిమానాలు విధించారు. తప్పుదారి పట్టించే లేబుళ్లు ముద్రించి ఆయిల్, ఉప్పు ప్యాకెట్లు విక్రయించిన వ్యాపారిపై భారీగా రూ.2లక్షల జరిమానా విధించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను నిల్వ ఉంచిన వ్యాపారిపై రూ.15వేలు జరి మానా విధించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ, ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినప్పటికీ కొన్ని వ్యాపారులు నిబంధనలు పాటించకపోవడం శోచనీయమ న్నారు. ఇకపై అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ తీసుకుని, నాణ్యత ప్రమాణాలకు లోబడి ఆహార ఉత్పత్తులు, సరఫరా చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని హానికరంగా ప్రభావితం చేసే విధంగా ఆహారాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## వినాయక నిమజ్జనానికి మద్యం నిషేధం విధించండి

**కలెక్టర్‌కు వినాయక మహెూత్సవ కమిటీ వినతి**

**విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ :** తిరుపతి నగరంలో ఆగస్టు 31న జరగనున్న వినాయక నిమజ్జన మహెూత్సవం సందర్భంగా మద్యం షాపులను మూసివేయాలని, మద్యపా నాన్ని నిషేధించాలని కోరుతూ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ మేరకు వినాయక మహెూత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి వినతి సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా తిరుపతిలో వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా ఆగస్టు 27న ఉత్సవాలు ప్రారంభమై 31న నిమజ్జనంతో ముగియనున్నాయని తెలిపారు. తిరుపతి నగరంలో సుమారు వెయ్యి ప్రతిమలతో నిమజ్జనోత్సవం నిర్వహించను న్నామని, దానికి సుమారు 30 వేల మంది ప్రజలు హాజరవుతారని వివరించారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లలో భాగంగా బారికేడింగ్, లైటింగ్, ప్రథమ చికిత్స కేంద్రాలు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అంతేగాక ఆ రోజు నగర పరిధిలో మద్యం షాపులను మూసివేయాలని, టపాకాయలు నిషేధించాలనే కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కరాటే శ్రీనివాస్, ఆకుల సతీష్, గుండాల గోపి, చెన్నం నవీన్, పార్థు, రెడ్డిబాబు, ఆనంద్, వాసు, భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి

**టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి**

**విశాలాంధ్ర - పుంగనూరు:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మండలంలోని వనమల దీన్నే గ్రామానికి విచ్చేయడంతో గ్రామస్తుల ఆధ్వర్యంలో బళ్లారి డ్రమ్స్ నడుమ బాణా సంచులు పేలుస్తూ భారీ గజమాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజలుకు అందిన సుపరిపాలన గురించి వాడవాడలా వివరిస్తూ కరపత్రాలను అందిం చడం జరిగింది. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడు తూ కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందు తాయని ఆయన తెలియజేశారు. కోటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం నిరుపే దలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టడం భూ వ్యతిరేక చట్టాన్ని రద్దుచేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగుల కోసం అధికారం చేపట్టిన నెల రోజుల్లోనే మెగా డీఎస్సీ ప్రకటించి 16,800 పోస్టులు భర్తీకి సిద్ధం చేయడం జరిగిందన్నారు పోలవరం పనులు వేగావంతం చేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలనే కర్తవ్యంతో కూటమీ ప్రభుత్వం ముందుకు వెళుతుదన్నారు. రాజధాని పనులను వేగవంతం చేసి దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రానికి రాజధాని నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రపంచంలోనీ దేశ విదేశాల్లో తిరిగి అనేక పరిశ్రమలను తీసుకొని వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు తల్లికి వందనం పేరుతో ప్రతి తల్లి ఖాతాలో వారి బిడ్డలను చదివించుకునే విధంగా నేరుగా 15000 నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అన్నారు వచ్చే నెలలో రైతు భరోసా కింద ప్రతి రైతుకు నగదు జమ చేసి రైతును ఆదుకోవడం జరుగుతుందన్నారు .రాబోయే రోజుల్లో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేస్తున్నామన్నారు అలాగే బీసీ ఎస్సీ ఎస్టీలకు రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందన్నారు. ఇలా కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మంచి చేయడం జరుగుతు న్నదన్నారు. ప్రజలు సైతం కోటమీ ప్రభుత్వం పక్షాన అండగా నిలవాలని కోరుతు న్నామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటా ప్రజలకు తెలియజేసి టిడిపి పార్టీని భలే పెతం చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సివి రెడ్డి పోలీస్ గిరి సయ్యద్ సుహేల్ భాష మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి యాదవ్ పాలడుగు రెడ్డప్ప నాయుడు ఎన్.చలపతి నాయుడు చిన్న మోహన్ నాయుడు నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు బాలినేని కవిత బుల్లెట్ నాయుడు ప్రకాష్ ఏం.కే.చౌదరి గిరి నాయుడు మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం మోహన్ రెడ్డి సద్దాం హుస్సేన్ ప్రసాద్ స్వామి గంగాధర్ భీమ్ గాని పల్లి మాజీ సర్పంచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి నిధులతో మహిళలు అభివృద్ధి చెందాలి: ఎంపీడీవో

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:** స్రీ నిధి, లింకేజి రుణాలు తో మహిళా సంఘ సభ్యుల కుటుంబాల జీవనోపా ధులను మెరుగుపరచుటకు దోహదపడుతుందని ఎంపీడి ఓ ,వెంకటరత్నమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు సమాఖ్య కార్యాలయంలో బుధవారం వి.పి.ఆర్.పి పై శిక్షణ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళ అభివృద్ధికి కొరకు బ్యాంకు లింకేజ్, స్రీ నిధి రుణాల ను వారి జీవన ప్రమాన స్థాయిని పెంచడం ద్వారా పేదరిక నిర్మూలన సాధించ వచ్చుననే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అనేక పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాల మరియు గ్రామ సంఘాల పటిష్టతకు కృషి చేస్తుంద౯న్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మండలంలో మహిళా సంఘస౯భ్యుల ద్వారా వినూత్నమైన జీవనోపాధులను మరియు మానవాభివృద్ధి సూచికలు తద్వారా గ్రామీణ పేద కుటుంభాల యొక్క తలసరి ఆదాయాన్ని మరియు జీవన ప్రమాణాలను మెరుగు పరుచుటకై కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిసి లు వి. ఓ లు మహిళలు పాల్గొన్నారు.

## 6న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో తులసి మహత్యం ఉత్సవం

**విశాలాంధ్ర - తిరుపతి :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఆగస్టు 6వ తేదీ తులసి మహత్యం ఉత్సవం ఘన ంగా జరుగనుంది. స్వామివారికి తులసి దళం అత్యంత ప్రీతికరమైనది. శ్రావణ శు ద్ధ ద్వాదశి నాడు తులసి ఆవిర్భావం జరి గిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆల యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహి స్తారు. ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు శ్రీ గోవింద రాజస్వామి వారు గరుడ వాహనాన్ని అధిరో హించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం ఉదయం 9.39 నుండి 10.30 గంటల వరకు బంగారు వాకిలి చెంత స్వామివారి ఆస్థానం ఘనంగా జరుగనుంది. ఇందులో అర్చకులు తులసి మహత్యం పురాణ పఠనం చేస్తారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలి

**ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీరాములు డిమాండ్**

**విశాలాంధ్ర - గూడూరు :** ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం గూడూరు నియోజకవర్గ ముఖ్యం సమావేశం సివిఆర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ను గత వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 1214 ను ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయం చేసి బోర్డులో ఉన్న 1200 కోట్ల రూపాయలను ప్రభుత్వ అవసరాలకు దారి మళ్ళించిందన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పున ప్రారంభిస్తామని పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కార్మికులందరి చేత ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ కూడా ఇంతవరకు సంక్షేమ బోర్డు ఊసే ఎత్తకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ విషయమై భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం మేరకు తిరుపతి జిల్లా కార్మికులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను పోస్ట్ కార్డులు వేసి తద్వారా కార్మిక సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లి సంక్షేమ బోర్డు సాధించుకోవాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రారంభించి పెండింగ్లో ఉన్న 46వేల క్లైములకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ , సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి జి రమేష్, సునీల్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మీరా, బాల, మస్తాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణాలతో జీవనోపాదులను మెరుగుపరచుకోండి

### శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీలో ఎమ్మెల్యే ఆదిమూలం

**విశాలాంధ్ర - సత్యవేడు:** శ్రీనిధి,బ్యాంకు లింకేజీ రుణాలతో స్వయం సహాయక సంఘాలు వారి జీవనోపాదులను మెరుగుపరచుకోవాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో త్రివిక్రమరావు అధ్యక్ష తన వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ పర్యవేక్షణలో శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు తీసుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా ఈ రుణాలతో మహిళా సంఘాలు కుటీర పరిశ్రమలు నెలకొల్పి వాటి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చును అన్నారు.మహిళా సాధికారత కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటు శ్రీనిధి,అటు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ నెలలో తిరుపతిలో మహిళా సాధికారత మహాసభలు నిర్వహించడానికి ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్టు ఆయన గుర్తు చేశారు. దీంతోపాటు పేదరిక కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకురావడానికి ఇప్పటికే నియోజకవర్గంలో 13 వేల బంగారు కుటుంబాలను గుర్తించినట్టు ఆయన పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో నడుస్తున్న పరిశ్రమలు సంబంధించిన యాజమాన్యాలు కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక చేయూత ద్వారా పేదరికం రూపుమాపడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.శ్రీనిధి క్లస్టర్ ఇంచార్జ్ మేనేజర్ ఆదిల్ భాష మాట్లాడుతూ 30 కోట్ల రూపాయలతో ప్రారంభమైన శ్రీనిధి సంస్థ ప్రస్తుతం 5700 కోట్ల రూపాయల టర్నోవర్తో కొనసాగుతుం దన్నారు.శ్రీనిధి రుణాల మంజూరులో జిల్లాలోనే సత్యవేడు మొదటి స్థానంలో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.శ్రీనిధి రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే సౌమ్మ వారి సంఘానికి జమవు తుందన్నారు.తదనంతరం శ్రీనిధి,బ్యాంకు లింకేజీ,ఉమెన్ లెడ్కు సం బంధించి 8 కోట్ల 34 లక్షల రూపాయల మెగా చెక్కును లబ్ధిదా రుల కు అందించారు.ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ మేనేజర్ సూర్య ప్రకాష్ ,ఫీల్డ్ అధికారి చైతన్య, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు, డిసిసి బ్యాంక్ మేనేజర్ కార్తీక్,వెలుగు కోఆర్డినేటర్లు శివకుమార్, పుల్లయ్య, జనసేన మండల నాయకుడు బాల మురళీకృ ష్ణ,మండల మహిళా సమైక్యఅధ్యక్షురాలుకోటేశ్వరిలబ్ధిదారులుపలువురుపాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా మహా సభను జయప్రదం చేయండి

### - ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .శ్రీరాములు , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ ప్రభాకర్

**విశాలాంధ్ర - గూడూరు :** ఆగస్ట్ 3, 4, 5 తేదీల్లో సూళ్లూరు పేటలో జరిగే తిరుపతి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీ రాములు , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్ .ప్రభాకర్ పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా మహాసభలగోడ పత్రికలను సీపీఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సూళ్లూరు పేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి భారీ మహా సభ జరుగుతుందన్నారు. ఈ మహా సభకు గూడూరు నియోజకవర్గంలోని కార్మికులు, సీపీఐ , అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , ఏ.ఐ.టి. యు.సి నియోజవర్గ అధ్యక్షులు సి.వి.ఆర్ కుమార్ ,చిల్లకూరు మండల కార్యదర్శి జి.రమేష్ , సునీల్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మీరా, బాల, మస్తాన్, భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతవసంతాలను జయప్రదం చేద్దాం

### - కత్తి ధర్మయ్య పిలుపు

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:** భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య గోడపత్రికల ద్వారా పిలుపునిచ్చారు. మండలంలోని వేదాల శ్రీనివాసపురం గ్రామంలో బుధవారం సిపిఐ 100 సంవత్సరాల మహాసభలను జయప్రదం చేయుటకు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో ఆగస్టు మాసం 3,4,5, తేదీ లలో సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరం లో అడుగు పెడుతున్న సందర్భంగా మహాసభలు జయప్రదం చేయాలన్నారు.100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ ఎర్రజెండా నీడన ఎంతో మంది బడుగు బలహీన వర్గాలు కులమతాలకు అతీతంగా వర్గ, వర్ణ బేధాలు లేకుండా ఎంతోమందికి ఇంటి స్థలాలు భూ పంపిణీ పెన్షన్లు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు అందించడంలో సిపిఐ పార్టీ పేదలకు అండగా ఉండి చేయూతనిచ్చిందన్నారు. పేదల పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని ఆయన కొనియాడారు. మండలం లో ఉన్నటువంటి ఎర్రజెండా నీడలో లబ్ధి పొందిన సభ్యులు శాఖా కార్యదర్శులు సానుభూతిపరులు ప్రతి ఒక్కరు కూడా విచ్చేసి జిల్లా మహాసభను సూళ్లూరుపేట నగరం ఎర్రజెండాలు ఎర్ర తోరణాలతో ఎరుపు మయం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వెంకట కృష్ణయ్య, కృష్ణయ్య, పీటర్, వెంకటమ్మ, రమణమ్మ, మణెమ్మ .తదితరులు పాల్గొన్నారు.

## సోమల పురవీధుల్లో ఊరేగిన పాలేటి గంగమ్మ

**విశాలాంధ్ర - సోమల :** సోమల మండలం నెల్లిమంద సమీపంలో వెలసిన పాలేటి గంగమ్మ ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు సోమల పురవీధుల్లో ఊరేగారు. అమ్మవారికి పుట్టినిల్లుగా భావించే పాయల వంశస్తుల కుటుంబాలకు ఆమె విచ్చేసి వారి నుంచి చీర సారె స్వీకరించారు. ఉదయం నుంచి అమ్మవారికి పలుమార్లు అభిషేకాలు నిర్వహించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన కొమ్ము, డప్పు వాయిద్యాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. అమ్మ వారు పురవీధుల్లో ఊరేగింపు సందర్భంగా పలువురు భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పాయల వంశస్థులు నాగరాజ, రమేష్, అమరనాథ్, శివకుమార్, గంగాధర్, జగన్మోహన, మరియు వరదం రమణ, ఎంపీటీసీ సావిత్రమ్మతదితరులుపాల్గొన్నారు.

## వికలాంగుడిని ఆదుకున్న దాత పార్థసారథి నాయుడు

**విశాలాంధ్ర - పెనుమూరు:** మండలంలోని కే సి పల్లి పంచాయతీ గొల్లపల్లి హరిజన వాడకు చెందిన ఎం మునరత్నం కుమారుడు జగదీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు పోగొట్టుకున్న వికలాంగుడికి చిత్తూరు టౌన్ చెందినటువంటి మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు ఒక జత బట్టలు పదివేల రూపాయలు నగదును బహు కరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ద్విచక్ర వాహనంలో పెనుమూరు నుంచి పల్లె మెట్టుకు వెళుతూ తండ్రి బిడ్డలు ఇద్దరు లారీ ఢీకొట్టడంతో పిల్లవాడికి రెండు కాళ్లు తండ్రికి చేయి దెబ్బ తగలడంతో ఇటువంటి పనులు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. మునిరత్నం భార్య కుటుంబ పోషణ కష్టంగా ఉండడంతో పిల్లవాడికి పింఛన్ మంజూరు కావడంలో జాప్యం కావడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. కావున దాతలు ఆదుకొని సహాయం చేయవలసిందిగా సందర్భంగా తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో అమాస మునిరెడ్డి ఇటీవల మరణించారు. బుధవారం ఆయన కర్మక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ హాజరయ్యారు. మునిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అరిపంచారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# బడుగులకు బంగారు బాటవేద్దాం: ఉపాధి పిడి

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:** పేదరికం అనుభవిస్తున్న బడుగులకు బంగారు బాట వేయడానికి' పి4' సర్వే ద్వారా గుర్తించాలని సత్తివేడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఉపాధి పీడీ, పీ.వీ శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ మందిరంలో బుధవారం ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో పి4 సర్వేపై సచివాల యం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వెనుకబ డిన కుటుంబాలను గుర్తించి వారికి ఉన్నత స్థాయి వ్యక్తులు ద్వారా అభివృద్ధికి చేయుటకు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో సర్వే చేశారు. ఈ సర్వే ద్వారా అట్టడుగున ఉన్న వారిని గుర్తిస్తారు.లబ్ధిదారుల ధ్రువీకరణ అనంతరం వారి వివరాలను సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫాంలో ఉంచుతారు. లబ్ధిపొందాల్సిన కుటుంబాలను సాయం చేసే కుటుంబాలతో అనుసంధానించడమే ఈ పీ-4 విధానంలో ప్రత్యేకతన్నారు.పి 4 సర్వే అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం చేపడుతు న్నారు.సంపద అధికంగా ఉన్న కుటుంబాలు అట్టడుగున ఉన్న కుటుంబాలకు ఆసరాగా నిలబడటమే దీని ఉద్దేశం అన్నారు. ఈ విధానం ద్వారా అట్టడుగున ఉన్న 20% మందికి మేలు జరుగుతు ందిని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పనులు పరిశీలించి కూలీలతో పని విధానాలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమ నేత, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావును కలిసిన: డాక్టర్.యం.డి.హెచ్

**విశాలాంధ్ర- వి. కోట:** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావును బుధవారం మంగళగిరి లోని ఆయన కార్యాలయంలో మండల బిసి నాయకులు డా, ఎం. డి. హెచ్ పవన్ కళ్యాణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెనుక బడిన తరగతి వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీల సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధిని ఉద్దేశించి చేపట్టాల్సిన కార్యక్రమాలు, డిమాండ్లు అలాగే ప్రస్తుత ప్రభుత్వం బీసీల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా నిర్వర్తించాల్సిన కర్తవ్యాలపై అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా దగ్గర్లో వేయబోతున్న నూతన కమిటీల విధావిధానాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు సతీష్ మరియు ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** ప్రజా సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని వీఎంపల్లిలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి మంత్రి అయిన తరువాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ధ్వంసమైన వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఇక సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారని తెలిపారు. సంవత్సరాని మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం వంటి పథకాలను ప్రజలకు అందించారన్నారు. ఇక ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారన్నారు.సంక్షేమ పథకాలు అందని వారు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు. అనంతరం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వీఎంపల్లిలో ఆర్వోవాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్, కురా రమేష్, కాసరం రమేష్, కోబాకు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత ప్రగతి

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షుడు హేమకుమార్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఈశ్వర య్యకాలనీలో ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా విద్య, వైద్యం, సోషల్ వంటి సేవా కార్యక్రమాలను చేస్తునానమన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు పుస్తకాలు తదితర వాటిని అందజేశామన్నారు. చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రమేష్రుఖ్, నారాయణ, శ్రీనివాసులు, సురేష్‌బాబు, అమీర్‌బాషా, చంద్రకాంత్, ప్రదీప్‌కుమార్, ప్రధానోపాధ్యా యురాలు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

ఎంజీఎం ఆస్పత్రి వైద్య బృందం

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంజీఎం ఆస్పత్రి వైద్యులు తెలిపారు. పట్టణంలోని సరస్వతీబాయ పురపాలకసంఘ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఎంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో అవాహన కార్యక్రమం చేపట్టారు. సుమారు 250మంది విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసూన మాట్లాడుతూ ముఖ్యంగా 8, 9, 10వ తరగతి చదివే బాలికలు యుక్తవయసులో వచ్చే రుతు సంబంధిత సమస్యలపై అవగాహన క లిగి ఉండాలనానరు. ఈ కార్యక్రమంలో వైద్యులు వివేక్ చైతన్య, ఉమామహేశ్వర్, అర్చన, ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమరవాణపై అవగాహన

**విశాలాంధ్ర- చిల్లకూరు:** మానవ అక్రమ రవాణా పై మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో, బుధవారం ,ముత్యాలపాడు గ్రామ పంచాయతీ రైటర్స్ సత్రం వద్ద అపెక్స్ గూడూరు కర్మాగారం లోని మహిళా కార్మికుల కు న్యాయమూర్తి సులోచనరాణి అవగాహన కల్పించారు. పిల్లలు, విద్యార్థులు , బాలికలు మరియు మహిళలను రకరకాల ప్రలోభాలకు గురిచేసి వారిని బిచ్చగాళ్ళుగా , వెట్టి ఛాకిరీ కార్మికులుగా , పనివారిగా చివరకు వ్యభిచార గ్రుహలలో భంధీలూగా మార్చడానికి ప్రయత్నం చేసే వారు మహిళలు అయినా మగవారైనా వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని అవగాహన తో పాటు సున్నితంగా హెచ్చరించడం జరిగింది. గూడూరు డిఎస్పీ గీతా కుమారి , ఎస్ ఐ రమేష్ బాబు, అరవ పార్వతయ్య , దాసరి వెంకటేశ్వర్లు , పరిశ్రమ ప్రతినిధులు మోహన్, షఫీ, శైలజ, శ్రావణ్ , మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దాసుకుప్పం బైపాస్ రోడ్డు అలైన్మెంట్ మార్పునకు చర్యలు తీసుకోండి

- తహసిల్దార్ రాజశేఖరుకు ఎమ్మెల్యే ఆదిమూలం సూచన

విశాలాంధ్ర-సత్యవేడు:దాసుకుప్పంలో ప్రతిపాదిత బైపాస్ రోడ్డు అలైన్మెంటు మార్పుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పలు అంశాలపై తహసిల్దార్ రాజశేఖర్,ఎంపీడీవో త్రివిక్రమ రావుతో సమక్షించారు.దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి 27 కోట్ల రూపాయలు మంజూరు చేయించాను అన్నారు.ఇందులో భూసేకరణకు 20 కోట్లు పోగా, మిగిలిన సొమ్ము రోడ్డు నిర్మాణానికి ఖర్చు చేయాల్సి ఉందన్నారు.అయితే ప్రతిపాదిత రోడ్డు అలైన్మెంట్లో మార్పులు చేయడానికి సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులను పిలిపించుకొని చర్యలు తీసుకో వాలని తహసిల్దారుకు సూచించారు.దలవాయి అగ్రహారంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోని శిథిలావస్థకు చేరుకున్న వ్యవ సాయ భవనాన్ని కూల్చివేయడానికి తగిన అనుమతులు తీసుకో వాలన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నియోజ కవర్గంలో సత్యవేడు పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు కాగా,మిగిలిన ఆరు మండలాలకు 30 లక్షల రూపాయలు చొప్పున మంజూరు అయిందన్నారు.గత వైసిపి హయాంలో ఎంపీ సీటు ఇచ్చిన నిర్విఘ్నుంగా పరిత్యజించి,పెత్తందారులను ఎదిరించి పార్టీ నుంచి బయటికి వచ్చాను అన్నారు.అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపిలో సీటు ఇవ్వడంతో సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచాను అన్నారు.పైగా అసెంబ్లీలో రాజ్యాంగ బద్ధంగా ప్రమాణ స్వీకారం చేశానన్నారు.అయితే ప్రస్తుతం తనపై ఎన్నో కుట్రలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అసలు పార్టీ అధికారాలేమి?ఎమ్మెల్యే అధికారాలేమిటో మీరైనా చెప్పండి అని మీడియాను కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట తనకు శిరోధార్యమని ఆయన స్పష్టం చేశారు.నామినేటెడ్ పోస్ట్ భర్తీలో మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి ఏకాభిప్రా యంతో నిర్ణయాలు తీసుకో వాలన్నారు.ఈ సమావేశంలో అంబేద్కర్ మండల అధ్యక్షులు రమణ,జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కార్వేటి నగరంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో బుధవారం ఉదయం 7:30 గంటలకు ఎంపీడీవో టి చంద్రమౌళి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ సిబ్బందితో హాస్టల్లోనే విద్యార్థుల హాజరు, విద్యార్థులకు ఉదయం వడ్డించు అల్పాహారము గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు హాస్టల్ సిబ్బంది పరిశు భ్రత తప్పక పాటించాలని తెలిపారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి ప్రతిరోజు క్రమశిక్షణతో మెలగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, రోజు ఉదయం ఐదు గంటలకే చదువుకోవాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ప్రతి విద్యార్థి ఎదగాలని అన్నారు. హాస్టల్ వార్డెన్ లేదా సిబ్బందితో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. మొదలగు విషయాల గురించి విద్యార్థులతో చర్చించారు. క్రమశిక్షణతో కూడిన విద్య ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని పేర్కొన్నారు.

## విద్య ప్రతి ఒక్కరికీ హక్కు

-ఎంఈఓ కే.రవీంద్రనాథ్

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:** విద్యాహక్కు చట్టం ప్రతి ఒక్కరికి హక్కు ఉందని మొదటి మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్ పేర్కొన్నారు. మండలంలోని కాంపాల్యం పంచాయతీ పరిధిలోని చెలమవారి గిరిజన కాలనీలో బుధవారం మొదటి విద్యాశాఖ అధికారి బడి ఈడు పిల్లలు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బడికి పంపించి, వారి భవిష్యత్తుకు బాటలు వేయడానికి సహకరించాలన్నారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం చాలా ముఖ్యం. ప్రతి పిల్లవాడు విద్యను పొందే హక్కు ఉంది, వారి భవిష్యత్తుకు పునాది వేస్తుందన్నారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వ ప్రత్యేకంగా వారిని గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

# అంధకారంలో జగనన్న కాలనీవాసులు

- సిపిఐ ఏర్పేడు మండల సెక్రెటరీ సర్దార్ శివ

**విశాలాంధ్ర - ఏర్పేడు :** ఏర్పేడు మండలం వికృతమాల పంచాయితీ పరిధిలో ఉన్న జగనన్న కాలనీ సిపిఐ నాయకులు సందర్శించడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని సమకూర్చేలా 2019 - 24 మధ్య గత ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం అమలు చేసింది. ఈ పథకం కింద వికృతమాల పంచాయితీ, మర్రిమంద పంచాయితీ లో 900 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు.జగనన్న కాలనీలలో సొంత ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని ఉంటున్న వారికి సరైన సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నారు. సొంత ఇంటి నిర్మాణం కోసం బయట వడ్డీలకు అప్పులు తెచ్చుకుని మరీ ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకుని, బయట అద్దెలు భరించలేక ఇక్కడికి వచ్చిన వారికి ప్రత్యక్ష నరకం కనిపిస్తోంది. కొంతమంది ఇళ్లల్లో ఉండలేక తాళాలు వేసుకుని తిరిగి మళ్లీ అద్దె ఇళ్లకు వెళ్లిపోతున్నా రు.కాపురం ఉన్న ఇంటికి తప్పితే చుట్ట పక్కల ఎక్కడా కనీసం విద్యుత్‌పోలు లేక అంధకారం అలుముకు ంటుంది. రాత్రి వేళ దొంగలు, పాముల భయంతో బిక్కుబిక్కుమం టున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే బురద, సెల్ఫోన్ వెలుతుర్లే దిక్కు. రాత్రి వేళ చీకట్లో నిర్మాణ సామగ్రి అంతా దొంగలు ఎత్తుకెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయట అద్దెలు కట్టలేక, కట్టుకున్న ఇంట్లో ఉండలేక అవస్థలు పడుతు న్నామని కాలనీ వాసులు చెబుతున్నార న్నారు.స్థానిక ఎమ్మెల్యే గారు, అదేవిధంగా జిల్లా కలెక్టర్ గారు, పంచాయతీ అధికారులు మా సమస్యలపై స్పందించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ ఏర్పేడు మండల సెక్రెటరీ సర్దార్ శివ విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ పారిశుధ్యమే ప్రధాన లక్ష్యం:ఎంపిడివో

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామీణ పారిశుధ్యమే ప్రధాన లక్ష్యంగా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పురుషోత్తం అన్నారు .బుధవారం మండలం లోని బొమ్మయ్యపల్లి గ్రామ పంచాయితీలోని దేవలంపేట పరిధిలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను తనిఖీ చేసారు. ఈక్రమంలో ఐవిఆర్ఎస్ కార్యక్రమం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. దేవలంపేట లో జరుగుతున్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఎస్ డబ్ల్యుపిసి పనితీరు, వర్మి కంపోస్ట్ తయారీ, ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి, గ్రామస్థులతోను, ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడారు గ్రాండ్ల వీధిలో డ్రైనేజీ సమస్యని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ప్రజాప్రతినిధులు, డిజిటల్ అసిస్టెంట్ విద్యాసాగర్, సచివాలయ సిబ్బంధి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ శ్రామికులు, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం గాదంకి పంచాయతీ గాదంకి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తూ బుధవారం పదవి విరమణ పొందిన వెంకటనారాయణ దంపతులను స్థానిక గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడుగా పదవీ విరమణ పొందిన సి.వెంకట నారాయణ చౌదరి దంపతులను టిడిపి నేత ఇరుగు గురుమూర్తి, ఉపాధ్యాయులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మంచి పౌరులను అందించేది కేవలం ఉపాధ్యాయుడే నని,ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయుడి చేసిన సేవలను,పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో కృషి చేసారని కొనియాడారు. వారికి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభావతి,రామకృష్ణ, గౌరీ,హసీనా బేగం,రామకృష్ణ, కల్పన,వాసు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పూజకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన అర్చకులు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ ధ్వజస్తంభ పూజకు విచ్చేయాలని ఆలయ అర్చకులు స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని ఆహ్వానించారు. పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఆయన్ను కలిసి ఆలయ మర్యాదలతో సన్మానించి ఆహ్వానించారు. వచ్చే నెల 7 న ధ్వజస్తంభానికి ఎంపిక చేసిన 60 అడుగుల టేకుమాను పట్టణానికి తీసుకురావడం జరుగుతుందని ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమా నికి తప్పకుండా విచ్చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను వారు అందించారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్

విశాలాంధ్ర - గంగవరం : పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని గంగవరం మండల సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు బుధవారం కలిసి సన్మానించారు. గంగవరం మండల సింగిల్ విండో చైర్మన్ గా నియమితులైన ప్రసాద్ నాయుడు మరియు డైరెక్టర్ లు పత్తికొండ హరిబాబు, శివరాంరెడ్డి లు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిసి సన్మానించారు. తమపై నమ్మకంతో సింగిల్ విండో పదవులు ఇచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మురళీ,ఆనంద్, గిరిధర్ గోపాల్, యుగంధర్, బాలాజీ, తదితరులు ఉన్నారు.

## లక్ష్మీభారతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీభారతి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం వారి స్వగృహంలో సంతాప సభ నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికిపుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

## కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన: : బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలోభాగంగా బుధవారం ఆయన పురపాలక సంఘం పరిధిలోని వీఎంపల్లిలో పర్యటించారు. మొదట వీఎంపల్లెలో గ్రీన్ ప్యానెల్ పరిశ్రమ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. వీఎం పల్లి వాసులకు పరిశుభ్రమైన తాగునీరు అందివ్వాలనే ఆశయంతో ఈ ప్లాంటు ఏర్పాటు చేయించామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ అవకాశం స్థానికులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అర్హులకు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పింఛను పెంపు అమలు చేశామని... వచ్చే నెల 2వ తేదీన అన్నదాత సుఖీభవ, 15న మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ.. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, కాసరం రమేష్, పేట బాలాజీ రెడ్డి, కోబకు లక్ష్మణ్, కూలీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కేబీఆర్‌పురం గంగమ్మ జాతరలో రోజా

విశాలాంధ్ర - పుత్తూరు :పుత్తూరు రూరల్ మండలం కేబీఆర్‌పురం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఈరోజు మాజీ మంత్రి ఆర్.కే రోజా ప్రత్యేకంగా పాల్గొన్నారు. జాతర సందర్భంగా గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు, వైఎస్సార్సీపీ నాయకులు అన్నా లోకనాథం గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఊరి ప్రవేశం దగ్గర నుంచి బైక్ ర్యాలీతో ఊరేగింపుగా ఆమెను ఆహ్వానించారు. అనంతరం ఆర్కే రోజా గ్రామ ప్రజలతో మమేకమై, విందు భోజనంలో పాల్గొని వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో పుత్తూరు మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జాతర మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## వల్లిపేడు లో పౌరహక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-చిల్లకూరు : మండలపరిధిలోని వల్లిపేడు గ్రామంలో బుధవారం, తాహశీల్దారు శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరులకు ఉండే హక్కులు మరియు బాధ్యతలగురించి అవగాహన కల్పించారు. ఆర్ఐ పూర్ణ చంద్ర, విఆర్ వో బాబి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.68కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,68,87,640లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 97.3గ్రాముల బంగారం, 882.250కిలోల వెండి, 235 నోట్ల విదేశీ కరెన్సీ వచ్చింది. ఈ ఆదాయం గత నెల 20వ తేదీ నుంచి 40రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## తాహశీల్దారు ఆధ్వర్యంలో మొక్కలపెంపకం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల తాహశీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం, తహశీల్దార్ ఆవరణలో పచ్చదనం పెంపొందించి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు పలు రకాల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొక్కుబడి చర్యలు కాకుండా ప్రత్యేక శ్రద్ధ తో లోతైన గుంటలు , వాటిలో ఎరువులు , సంరక్షణకు ట్రీ గార్డుల ను తెప్పించిన తర్వాత ప్రజాప్రతినిధుల సహకారం , సిబ్బంది మద్దతు తో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే మంచి ఉద్దేశ్యంతో , ఉన్నతమైన ఆశయం తో చేపట్టారు. టీడీపీ నాయకులు కోట సతీష్ యాదవ్, మాజీ యంపిటిసి అన్నం మునిశేఖర్ గౌడ్ తదితరులు మొక్కలు నాటారు.

## మండలానికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలంలో గడపగడపకు సుపరిపాలన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి రానున్నట్లు పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి గారు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమ వుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మండలంలోని ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నియోజకవర్గ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మరియు బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు వివరించనున్నట్లు తెలుస్తున్నది ఈ సందర్భంగా మండల నాయకులు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సన్నద్ధమవు తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మండల కేంద్రంలో బ్యానర్లు కటౌట్లు తయారీలో నాయకులు నిమగ్నమై ఉన్నారు గురువారము మండల కేంద్రంలో సందడి ఎక్కువగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాహటంగా తెలియ జేస్తున్నారు.

## మహిళ అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రూరల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ 5 వ వీధి వద్ద మహిళ అనుమానస్పద స్థితి లో మృతి చెందిన సంఘటన మంగళ వారం రాత్రి చోటు చేసుకుంది. గూడూరురూరల్ ఎస్. ఐ .మనోజ్ కుమార్ కథనం మేరకు మృతురాలు గూడూరు పట్టణంలోని నలజాలమ్మ వీధిలో నివాసం ఉంటున్న షేక్ . సాహేరా భాను (33) గా గుర్తించామన్నారు. ఇందిరమ్మ కాలనీ 5 వ వీధి నందు మహిళ చనిపోయిందని స్థానికులు సమాచారం ఇచ్చారు అన్నారు. మృత దేహం పై ఎటువంటి గాయాలు లేవన్నారు. మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి కోరారు. బుధవారం కలెక్టరేట్ కార్యాల యంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా రాబోయే వర్షాకాలంలో ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు.గురించి చర్చించారు.

## ముక్కంటి సేవలో గాలి జనార్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం గాలి జనార్ధన్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టీడీపీ నాయకులు నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం తెలుగుగంగ కాలనీలో గల సరస్వతీ బాయి పురపాలక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ పాఠశాలలో 8,9,10 తరగతుల్లో చదువుతున్న దాదాపు 250 మంది బాల, బాలికలకు ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎంజీఎం వైద్యులు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ... ముఖ్యంగా 8,9,10 తరగతుల్లో చదివే బాలికలకు ఈ యుక్త వయసులో వచ్చే రుతు సంబంధిత సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. డాక్టర్ వివేక్ చైతన్య (గుండె సంబంధిత వైద్య నిపుణులు), డాక్టర్ ఉమామహేశ్వర్ (చిన్న పిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ అర్చన(పంటి సంబంధిత వైద్య నిపుణులు) పిల్లలకు ఆరోగ్యం కోసం కావాల్సిన ప్రతి విషయం పట్ల పూర్తి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి మాట్లాడుతూ... తమ పాఠశాల పిల్లలకు ఆరోగ్య అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ఎంజీఎం ఆస్పత్రి డైరెక్టరు గుడ్లూరు మయూర్ కు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అత్తూరు రుద్రి మోహన్‌కి కవి రత్న బిరుదు ప్రదానం

విశాలాంధ్ర - పుత్తూరు :అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ 36 ప్రపంచ రికార్డ్ లు సాధించిన శ్రీ శ్రీ కళావేదిక వారు ఈనెల 27 వ తేదీన విశాఖ సాగర కవితోత్సవం పేరిట విశాఖపట్నం శుభం పంక్షన్ హాలులో 150వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో 150 మంది కవులకు సాహితీ పట్టాభిషేకం నిర్వహించారు. ఈసందర్బంగా రచయిత కవి అయిన పుత్తూరుకు చెందిన అత్తూరు రుద్రి మోహన్ కి కవి రత్న బిరుదు ప్రదానం చేసారు. దిగులు చెందుతున్న గులాబీలు, ప్రజ్వల జ్యోతి వెలిగించాలి అను రెండు స్వీయ కవితలు చదివి వినిపించారు. ఆ రెండు కవితలకు పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారధి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీల చేతుల మీదుగా కవిరత్న బిరుదు ఒసగి ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువా కప్పి పుష్ప మాలతో ఘనంగా సత్కరించారు. దీంతో ఆయన కు కార్యవర్గ సభ్యులు, కవులు, కళాకారులు ప్రశంసలు కురిపించారు.

## వర్షాలకు ముందస్తు చర్యలు తీసుకోండి

### -కలెక్టరును కోరిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: త్వరలో వర్షాకాలం రానున్న సందర్భంగా నీటి వనరులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ను కోరారు. తిరుపతి కలెక్టరేట్ లో బుధవారం ఆయన కలెక్టరును కలిసి వినతిపత్రం సమర్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చెరువులపై ఆధారపడి వ్యవసాయం జరుగుతోందన్నారు. వర్షాల వలన చెరువులు దెబ్బ తినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం జలవనరుల శాఖను అప్రమత్తం చేయాలని అత్యవసర నిధులను మంజూరు చేయాలని కోరారు. అంటు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మంచినీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో మురుగు కాలువల్లో ఉన్న పూడికను పూర్తిస్థాయిలో తొలగించి, వర్షం నీరు సాఫీగా వెళ్లే విధంగా చూడాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆయనకు హామీ ఇచ్చారు.

## సర్వసభ సమావేశంలో చర్చించి వార్డుల్లో అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - పుత్తూరు :పుత్తూరు: పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీధర్మరాజులస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలో పట్టణ ప్రథమ పౌరుడైన మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి పేరు లేకపోవడాన్ని కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. బుధవారం పురపాలక సంఘ సాధారణ సమావేశం చైర్మన్ హరి అధ్యక్షతన జరిగింది. టీడీపీ ఫ్లోర్ లీడర్ జీవరత్నంనాయుడు మాట్లాడుతూ ఏటా ద్రౌపదీదేవి బ్రహ్మోత్సవాల్లో మున్సిపాలిటీ తరపున చీర ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని అయితే నేటి సమావేశ అజెండాలో ఆ విషయాన్ని ప్రస్తావించకపోవడాన్ని ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలో మున్సిపల్ చైర్మన్ హరి పేరును ఎందుకు ముద్రించలేదని ప్రశ్నించారు. మున్సిపాలిటీ తరపున సారీను, మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా ఇవ్వాల్సి ఉండగా ఆహ్వాన పత్రికలో ఆయన పేరే ప్రస్తావించకపోతే ఎలా అంటూ నిలదీశారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో మున్సిపాలిటీ నిదులు ఖర్చు చేయడంతో పాటు సిబ్బంది సేవల పాత్ర ఎంతో ఉందన్నారు. అయినా మున్సిపాలిటీ చైర్మన్ పేరును ప్రస్తావంచకపోవడం ఎమ్మెల్యేకి తెలిసి జరిగిందా? తెలియక జరిగిందా? అన్న విషయాన్ని మీరే చెప్పాల్సి ఉందన్నారు. దీనిపై టీడీపీ ఫ్లోర్ లీడర్ జీవరత్నంనాయుడు సమాధానం ఇస్తూ పొరపాటు జరిగిందని, దానిని సరిదిద్దుతామని చెప్పారు. అవసరమైతే చైర్మన్ పేరుతో పాటు మళ్లీ ఆహ్వాన పత్రికను ముద్రిస్తామని స్పష్టం చేశారు. అమ్మవారికి మున్సిపాలిటీ తరపున ఇచ్చే సారీ ఆనవాయితీని కొనసాగిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు కమిషనర్ మంజునాథ్ గౌడ్ వైస్ చైర్మన్ శంకర్ మున్సిపాలిటీ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వైకాపా గ్రామకమిటీ నియామకాలు

విశాలాంధ్ర - వి. కోట : మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ల ఎన్నికలు ముమ్మరంగా కొనసాగుతుండగా కార్యకర్తలు సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు డా. ఎన్. . వెంకటేగౌడ ఆదేశాల మేరకు ఎంపీపీ, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు యువరాజ్ ఆధ్వర్యంలో బుధవారం పాముగానిపల్లి, ముదరందొడ్డి, బైరుపల్లి పంచాయతీలలో పర్యటించి నాయకులు, కార్యకర్తల సమక్షంలో వైస్సార్సీపీ గ్రామ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ యువరాజ్ మాట్లాడుతూ 2019నుండి 2024 వరకు వైస్సార్సీపీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన పాలనలో కులం, మతం,ప్రాంతం, పార్టీ చూడకుండా ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ కూడా పలమనేరు నియోజక వర్గం లో ఆదేవిధమైన పరిపాలన అందించారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు లక్ష్మణ్ రెడ్డి, డా, ఏ. కే. తమీమ్ ఖాన్, మండల యూత్ అధ్యక్షులు పవన్ కుమార్ ,జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి మావత్తూర్ మని గారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శివరాం , రైతు విభాగం అధ్యక్షులు రాధాకృష్ణ రెడ్డి , మండల ఉప అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,సోసియల్ మీడియా శివకుమార్ , వార్డు సభ్యులు కుమార్ రాజు , కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమీషనర్

విశాలాంధ్ర - పుత్తూరు :తిరుపతి జిల్లా పరిధిలోని పుత్తూరు ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్‌ను చిత్తూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ విజయ్ శేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయన ప్రాపర్టీ రికార్డులను పరిశీలించి, మద్యం, నాటుసారాయి నేరాల నిరోధం, చట్టాల అమలులో సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి నిర్వహణలో పాటించాల్సిన నియమావళి పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ బి. మురళి మోహన్, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. అంజద్ బాషా పాల్గొన్నారు.



## వజ్రాలు రత్నాభరణాలపై 30% తగ్గింపు

విశాలాంధ్ర- తిరుపతి: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ రెస్పాన్సిబుల్ జ్యువెలరీగా ప్రపంచంలోనే అత్యంత విశ్వాసనీయ ఆభరణాల బ్రాండ్‌లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఎంతో పుణ్యప్రదమైన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భక్తిశ్రద్ధలతో శాశ్వత సౌందర్యాలతో ఈ వేడుకలు జరుపుకోవడానికి వినియోగదారులను ఆహ్వానిస్తుంది. పవిత్రమైన ఈ పండుగను స్మరించుకుంటూ, మీ పండుగ వేడుకలకు మెరుపులు అద్దడానికి ప్రతి పండుగకు ప్రాముఖ్యతను జోడించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడిన 100% జెన్యూన్ ఆఫర్లను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తోంది. ఈ పండుగలో భాగంగా అన్ని బంగారం, అన్కట్ వజ్రాలు మరియు రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30% ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చు. అదనంగా, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపును అందిస్తోంది మలబార్, 2025 ఆగస్టు 8వ తేదీ వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి, నియమ నిబంధనలు షరతులు వర్తిస్తాయి.కుటుంబ శ్రేయస్సు రక్షణ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ జరుపుకునే పండుగ ఈ వరలక్ష్మీ వ్రతం, ఆయా విలువలను ప్రతిబింబించే ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సందర్భం, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వద్ద లభించే ప్రతి ఆభరణం సంప్రదాయం, నమ్మకం కాలాతీత అందాన్ని ప్రతిబింబిస్తుంది.మలబార్ ప్రామిసెస్' ద్వారా నమ్మకం, పారదర్శకత కస్టమర్ సంతృప్తి అనే ప్రధాన విలువలను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఎల్లప్పుడు నిలబెట్టుకుంటూనే ఉంది. ప్రతి ఆభరణం 100% హెచ్ యు ఐ డి ధృవీకరణతో, పూర్తి ప్రామాణికత ట్రేసబిలిటీని నిర్ధారిస్తుంది. ప్రతి ఆభరణం కఠినమైన 28 పాయింట్ల నాణ్యత తనిఖీలకు లోనవుతుంది ప్రతి కొనుగోలుకు ఒక సంవత్సరం ఉచిత బీమా మద్దతు ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని షోరూమ్లలో మీ నగలకు జీవితకాల ఉచిత నిర్వహణ లభిస్తుంది, అలాగే వినియోగదారులు తమ పాత బంగారం మరియు వజ్రాలు మార్పిడి చేసుకున్నప్పుడు 100% విలువ లభిస్తుందనే హామీ ఇస్తారు. అన్ని రకాల ఖర్చులను వివరణాత్మకంగా చూపించే పారదర్శక ధరల పట్టిక అనేది మలబార్ కస్టమర్ల అనుభవంలో ఒక ప్రామాణిక భాగం.బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులకు కట్టుబడి ఉండే మలబార్ గోల్డ్ డైమండ్స్, తాము అమ్మే బంగారం వజ్రాలు ధృవీకరించబడిన అధీకృత మార్గాల ద్వారా నైతికంగా సేకరించబడుతున్నాయని హామీ ఇస్తుంది. కఠినమైన నాణ్యత నియంత్రణలతో మరియు అంతర్జాతీయ ధృవపత్రాలతో ప్రతి ఆభరణం అత్యున్నత నైపుణ్యం మరియు సమగ్రత ప్రమాణాలకు అనుగుణంగా తయారు చెయ్యబడతాయని నిర్ధారిస్తుంది.



## ఏడు సంవత్సరాల నుండి భూ వివాదం

### సర్వే చేయడానికి వచ్చిన అధికారులు చేతులూపుకుంటూ వచ్చారు

విశాలాంధ్ర - చౌడేపల్లి :మండలం లోని కాగితి గ్రామపంచాయతీ కాగితి రెవిన్యూ పైకి సర్వేనెంబర్ 316/4,316/1 రెడ్డెప్ప కు, సరస్వతమ్మ కు భూ వివిదం నడుస్తుంది. ఐతే ఈ వివాదం గత ఏడు సంవత్సరాల నుండి నడుస్తుంది. నాలుగుసార్లు సర్వే చేసి సదరు భూమి రెడ్డెప్పకు చెందినదని చెప్పడం జరిగింది.ఐతే సరస్వయమ్మ తరపున వాళ్ళు సదరు భూ సమస్య పైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పుంగనూరు లో దావాకూడా వేశారు. ఐతే సర్వేనెంబర్లు ఎక్కడెక్కడ ఎవరివి వస్తాయో చూపడం లో సర్వేయర్లు విఫలమౌతున్నారు. అంతే కాకుండా భూములకు సంబంధించిన రికార్డులు కూడా యమ వద్ద లేవని, నిర్లక్ష్యం గా సమాధానం చెప్తున్నారు. అసైన్మెంట్ భూములు పట్టాలిచ్చినప్పుడు అసైన్మెంట్ ఫైలు, సర్వేయర్ స్కెచ్, గ్రామపంచాయతీ నోటీసు బోర్డు లో నోటీసు అంటించడం, ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నాయని తెలుసుకొని, సదరు భూమి ఎవరి ఆధీనంలో, అనుభవం లో లేకపోతే పట్టా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒకే భూమిని ఏవిధంగా పట్టాలు ఇస్తారు. అలా ఇచ్చిన పట్టాల పై గల ఏ. యం నెంబర్లు, పసలీలు చూస్తూ ఎవరికి ముందు పట్టాఇచ్చారో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలో బుదవారం 316 సర్వేనెంబర్ సర్వేచేయడానికి వచ్చిన అధికారులు ఎటువంటి గొలుసు, ఫోర్ రిజిస్టర్, రికార్డులు తీసుకొని రాకుండా చేతులు ఊపుకుంటూ వచ్చి ఇరుపక్షాలను ఇబ్బంది పెట్టారు. ఉన్నతాధికారులు వెంటనే కలుగజేసుకొని రికార్డులు లేకుండా విధులు నిర్వహిస్తున్న అధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకొని, వెంటనే సదరు భూ సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# ఘాట్ రోడ్ వాహనాలపై నిర్దిష్టమైన పాలసీ డాక్యుమెంట్ సిద్ధంచేయాలి

## - అధికారులకు టీటీడీ అదనపు ఈవో ఆదేశం

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** తిరుమలలో రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రాకపోకలను, తద్వారా ఏర్పడుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఘాట్ రోడ్లలో వాహనాలు మరియు తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణపై పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం తిరుమల గోకులం సమావేశ మందిరంలో టీటీడీ ట్రాన్స్‌పోర్ట్, అటవీ, విజిలెన్స్, ఆర్టీఏ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుమలలో ట్రాఫిక్‌ను నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ పాలసీ డాక్యుమెంట్ లో ఈవీ పాలసీ, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను బలోపేతం చేయడం, ప్రైవేట్ జీప్ డ్రైవర్లకు అవగాహన కల్పించడం, పాత వాహనాల వల్ల ఏర్పడుతున్న పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడం వంటి అంశాలు చేర్చాలని సూచించారు.అలాగే తిరుమలలో ప్రీపెయిడ్ టాక్సీ సదుపాయం ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలం గుర్తించడంతో పాటు భక్తుల సౌకర్యార్థం కనీస, గరిష్ట ఛార్జీలను నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషా రెడ్డి, టీటీడీ డిప్యూటీ సిఈఫ్ ఫణికుమార్ నాయుడు, విజిలెన్స్ అధికారులు రామ్‌కుమార్, సురేంద్ర, జిల్లా రవాణా అధికారి కె. మురళి మోహన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' పథకంపై అవగాహనా సదస్సు

**విశాలాంధ్ర- సత్యవేడు:** ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పిఎం విబిఆర్వై పథకంపై అవగాహనా సదస్సును శ్రీసిటీలో నిర్వహించారు. యువతకు ఉపాధి లక్ష్యంగా ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ ప్రోగ్రామ్ ఈఎల్ఐ అని కూడా పిలిచే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించింది. దీని పట్ల అవగాహన పెంచడం, సమర్థవంతంగా అమలు చేసేలా ప్రోత్సహించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం.ఇందులో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓకు చెందిన ఉన్నతాధికారులు, శ్రీసిటీలోని వివిధ పరిశ్రమల హెచ్‌ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈపీఎఫ్ఓ అధికారులు పీఎం విబిఆర్వై పథకంపై సమగ్ర వివరణ ఇచ్చారు.ముఖ్యంగా తయారీ రంగంలో భారీగా ఉద్యోగాల సృష్టి, కంపెనీ యాజమాన్యాలు మరియు కొత్త ఉద్యోగులకు అందించే ఆర్థిక ప్రోత్సాహకాల గురించి హైలైట్ చేశారు.ఉపాధిని ప్రోత్సహించ డానికి రూపొందించిన వేతన-సంబంధిత ప్రోత్సాహకాలను, తప్పనిసరి ఈపీఎఫ్ఓ నమోదు ఆవశ్యకత గురించి వివరించారు.ఇంకా ఈ పథకం క్రింద లభించే వివిధ ప్రయోజనాలను సమర్థవంతంగా,పారదర్శకంగా పంపిణీ చేయడానికి ఆధార్-ఆధారిత ప్రత్యక్ష బదిలీ డిబిటి వినియోగాన్ని విశదీకరించారు.తయారీ రంగ యాజమాన్యాల కోసం రూపొందించిన ప్రత్యేక నిబంధనలను కూడా వివరించారు.అదనపు కేంద్ర పీఎఫ్ కమిషనర్ ఏపీ వీరభద్ర స్వామి,ప్రాంతీయ పిఎఫ్ కమిషనర్ (కడప) రవితేజ రెడ్డి,ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ (తిరుపతి) సతీష్ కుమార్,ఇతర సీనియర్ ఈపీఎఫ్ఓ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సమావేశం ప్రారంభంలో శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ సమావేశంలో పాల్గొన్న అధికారులు, పరిశ్రమల ప్రతినిధులను సాదర స్వాగతం పలుకగా,శ్రీసిటీ హెచ్‌ఆర్ ప్రతినిధి వి.శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించారు. మరియు అందరూ పరస్పర చర్చల్లో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించారు. సుమారు 60 మంది పరిశ్రమ ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు. ఈ తరహా పలు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ తమకు తగు ప్రోత్సాహం అందిస్తున్న శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైనేజీ కాలువల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**విశాలాంధ్ర - తిరుపతి :** డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 31 వ వార్డులోని బొమ్మగుంట తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపిస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టి, దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మగుంటలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టి, త్రాగునీరు సరైన సమయంలో పంపిణీ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట 31వ వార్డు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డిసిపి ఖాన్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## ఆగష్టు 16న గోకులాష్టమి

### పెద్దశేష వాహనంపై శ్రీకృష్ణస్వామి కటాక్షం

**విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణస్వామి ఆలయంలో ఆగష్టు 16న గోకులాష్టమి పర్వదినాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. గోకులాష్టమి రోజున ఉదయం శ్రీకృష్ణస్వామి మూలవర్లకు అభిషేకం, అర్చన నిర్వహిస్తారు. శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో మధ్యాహ్నం 3 నుండి 4 వరకు శ్రీ కృష్ణ స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సాయంత్రం స్వామివారికి ఊంజల్‌సేవ జరుగనుంది. రాత్రి 7 నుండి 8.15 గంటల వరకు స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి కటాక్షించనున్నారు. అనంతరం రాత్రి 8.30 నుండి 9 గంటల వరకు గోపూజ, గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఆగష్టు 17న ఉట్లోత్సవంను పురస్కరించుకొని మధ్యాహ్నం 3 నుండి 4 వరకు స్నపన తిరుమంజనం, తరువాత ఊంజల్‌సేవ జరుగనుంది. సాయంత్రం 6.15 నుండి 7.30 గంటల వరకు స్వామివారికి ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. ఈ కారణంగా ఆగష్టు 16న ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవను టీటీడీ రద్దు చేసింది.

## ముక్కంటిని దర్శించుకున్న రాష్ట్ర విజిలెన్సు కమిషనర్

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ అనిల్‌చంద్ర పునీత్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఈవో బాపిరెడ్డి వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరు మండల సీపీఐ కార్యదర్శిగా డిమహేష్ ఏకగ్రీవ ఎన్నిక

**విశాలాంధ్ర - పుత్తూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శిగా డి.మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం పుత్తూరు అంబేద్కర్ భవనం నందు ప్రతినిధుల సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఐ పుత్తూరు మండల నూతన కమి టీని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. పుత్తూరు మండలం కార్యదర్శిగా డి.మహేష్‌ను రెండవసారి ఎన్నుకోవడం జరిగింది కార్యవర్గ సభ్యులుగా 13 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డి. మహేష్ మాట్లాడుతూ మండల కార్యదర్శిగా రెండవసారి నన్ను ఎన్నుకున్న జిల్లా, రాష్ట్ర నాయక త్వానికి విప్లవ అభినందనలు తెలియజేస్తూ మండలంలో పేదలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తాన న్నారు. అదేవిధంగా పట్టణంలో మురికినీటి కాలువ లకు రైల్వే అండర్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా మార్చాలని ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు భూమి కోసం పోరాటం చేస్తామన్నారు.గాలేరు.నగిరి ,వేణుగో పాలపురం సాగర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని అన్నారు.టిట్కోఇల్లు ప్రతి లబ్ధిదారుకి చేరేవరకు పోరాటం చేస్తామని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు అధికా రంలో ఉన్న తెలియజేసి పార్టీ ఎన్నికలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయా లని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134